ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
ఆదివారం 27 ఆగష్టు 2023 8 పేజీలు



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో రాణించాలి

**డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్**



*మంచిర్యాల, ప్రభాతవార్త*

విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ చట్టాల గురించి గెలుసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలకు అవకాశం లేకుండా ఉంటుందని మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్ అన్నారు. మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థినిలకు శనివారం రామగుండం పోలీస్ కమిషనర్...

2లో...

# మరోమారు బీఆర్ఎస్ సర్కారు రావడం ఖాయం

3లో...



- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తాం
- రాష్ట్రంలోనే చెన్నూర్ గొప్ప నియోజకవర్గంగా మారుతుంది
- ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

తెలంగాణలో మరోమారు బిఆర్ఎస్ సర్కారు రావడం ఖాయమని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. మరోసారి చెన్నూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన బాల్క సుమన్‌కు మంగళ హారతులు, డప్పుచప్పుళ్లు, బతుకమ్మలతో బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వాగతం పలికారు. ఇందారం మొదలుకొని జైపూర్, భీమారం, చెన్నూర్ మీదుగా కొనసాగిన వేలాది మంది కార్యకర్తలతో కొనసాగిన ప్రజా ఆశీర్వాద ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించింది. చెన్నూర్ అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహాలనికి పూలమాల వేసిన అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 82శాతం ప్రజలు బిఆర్ఎస్ కే ఓటేస్తారని సర్వేలు చెబుతున్నాయని, చెన్నూర్ బిఆర్ఎస్ కంచుకోట అని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. చెన్నూర్ రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారుతుందన్నారు. నాలుగు కోట్లతో నాలుగు ఎకరాల్లో చెన్నూరు బస్సు డిపోను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. 80 కోట్లతో మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు....

2లో...

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్...



2లో...

# హరితహారంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

వివరాలు 2 లో..

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**



2లో...

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు పూర్వ వైభవాన్ని తీసుకవచ్చే విధంగా ప్రణాళికలు రూపొదించి ఆ దిశగా పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వరణ్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున సారంగాపూర్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామ శివారు షేక్ సాలొద్దిన్ అటవీ ప్రాంతంలో జాతీయ రహదారులు, జాతీయ రహదారికి ఇరువైపులా మల్టీ లేయర్ క్రమంలో 2000 పొనికి మొక్కలు కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు. గతంలో నాటిన మొక్కలు చనిపోయిన, వంగిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటడానికఇ చర్యలుచేపట్టాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు గుంతలు తవ్వే పనులను అప్పగించి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ అడవుల జిల్లాగా పేరుగాంచిందని, జిల్లాలో అడవులను, పచ్చదనాన్ని సంతరించుకుని పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజల సహకారంతో...

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

- 8వ విడత హరితహారం కార్యక్రమంలో మొక్కను నాటిన జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త*

మానవజాతి మనుగడకు మొక్కలే జీవనాధారం అని, భవిష్యత్ తరాల వారికి స్వచ్ఛమైన గాలిని అందించడం మన బాధ్యత అని, అందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. 8వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సఖి కార్యాలయ ఆవరణలో....

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో రాణించాలి

మంచిర్యాల, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థినిలకు శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్, ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణ ఇన్స్‌పెక్టర్ ర ఆజు ఆధ్వర్యంలో మహిళా చట్టాలు, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, ఫోక్స్ ర్యాగింగ్ సైబర్ క్రైమ్, ట్రాఫీక్ రూల్స్ భద్రతలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ సుధీర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులను సైతం అప్రమత్తం చేయాలని, అపరిచితులు ఎవరైనా ఫోన్ చేసి తమ ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంటు నెంబర్, ఓటిపి నెంబర్లు చెప్పమని కోరితే అటువంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్లో ఎటువంటి నెంబర్లు, ఓటిపిలు ఇతర వ్యక్తులకు చెప్పవద్దన్నారు. మన వ్యక్తిగత వివరాలు, ఫోటోలు ఇతర వ్యక్తులకు



పంపకూడదన్నారు. ప్రజలు ఎవరైనా ఎటువంటి సైబర్ నేరానికి గురైన వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి గాని, వెబ్‌సైట్‌లో కానీ సంప్రదించి నష్టఇయతే వెంటనే మీరు పోగొట్టు కున్న డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అవగాహన లోపంతో చిన్న చిన్న సమస్యలకు, ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉంటే బాగుంటుందన్నారు. మహిళలపై జరుగుతున్న సంఘటనల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఏదైనా సమస్య ఉంటే ధైర్యంగా పోలీసు వారికి సమాచారం అందించాలని డయల్ 100, రామ గుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్ 916303923700కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. విద్యార్థి దశ నుండే ట్రాఫీక్ నియమాలపై అవగాహన ఉండాలని తమ తల్లిదండ్రులు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు కలిగి కలిగి ఉండాలని ద్విచక్ర వాహనం నడిపనప్పుడు హెల్మెట్ ధరించాలని అదే విధంగా కారు నడిపినప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని రోడ్ సేఫ్టీ ట్రాఫీక్ రూల్స్ పాటించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డీసీపీ సూచించారు. తదనంతరం విద్యార్థినిలు పోలీసు సిబ్బందికి రాఖీలు కడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజు, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి:** 8వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సఖి కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ గారితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా ఈ హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా సఖి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడే ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండేవారి ఆలోచన విధానం కూడా మారు తుందని అన్నారు. భూ మండలంపై పెరుగుతున్న కాలు ష్యాన్ని తగ్గించేందుకు ప్రాణ వాయువు అయిన ఆక్సీజన్ శాతాన్ని పెంచే ందుకు వర్షాలు పడేందుకు విపత్తుల సమయంలో చెట్లు ఎంత గానో ఉపయోగ పడతాయని భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లేనని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. 9వ విడత హరిత హారంలో భాగంగా జిల్లా పోలీసు



శాఖకు అప్పగించిన లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌ల ఆవరణలో పోలీసు శాఖకు సంబంధించిన ఇతర భూమిలో విరివిగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటడం బాధ్యతగా భావించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలన్న వారికి మంచి ఆరోగనయంను అందించాలన్న ఇప్పటి తరంవారు విరివిగా మొక్కలు నాటడం తప్పనిసరి అని జాతి మనుగడకు మొక్కలే జీవనాదారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వీరన్న, ఏఓ యూనుస్, ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు రమేష్, రామకృష్ణ, రాంనిరంజన్, ఆర్ఎస్ఐలు వినోద్, రవికుమార్, సాయికుమార్, సాయుధ దళా డిసిఆర్బి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు హక్కు గల ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకోవాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డిసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములు, మంచిర్యాల తహసిల్దార్ భోజన్నలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత రాజానయంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని



ఎన్నుకోవాలని, భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల సమయంలో తప్పనిసరిగా తమ ఓటును వినియో గించుకొని సమర్ధవంతమైన నాయక ్త్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వయసు అర్హత గల వారు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతుగా వమస్సు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసు కోవడంతో ఓటు హక్కు వినియో గించు కునేలా చైతన్య పరచాలని తెలిపారు. ఎన్నికల సంవత్సరం అయినందున వయసు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, యువతి, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్

### మహిళల హక్కులపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహిళల పట్ల జరుగుతున్న హింస



గురించి,వాటి పరిష్కారం గురించి వివరించారు.అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే బేటి బచావో బేటి పడావో పథకం గురించచి అవగాహన కల్పించారు.వీటితో పాటుగా 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు వినియోగం,దాని ప్రయోజనాలు గురించి వివరించారు.

## మత్స్యకారుల సంక్షేమం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి:** మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని గోదావరి నది తీరంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేప పిల్లలు, రొయ్య పిల్లలను విడుదల చేసి వాటి పెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. నస్పూర్ గోదావరిలో 22లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలోని చెరువులు, కుంటలతో పాటు వివిధ నీలి వనరులలో దాదాపు 2కోట్ల చేప పిల్లలను విడుదల చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి:** తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించడంతో పాటు పూర్వ వైభవాన్ని తీసుకవచ్చే విధంగా ప్రణాళికలు రూపొదించి ఆ దిశగా పనులు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వరణ్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున సారంగాపూర్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామ శివారు షేక్ సాలొద్దిన్ అటవీ ప్రాంతంలో జాతీయ రహదారులు, జాతీయ రహదారికి ఇరువైపులా మల్టీ లేయర్ క్రమంలో 2000 పొనికి మొక్కలు కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటి సంరక్షించడం జరిగిందని తెలిపారు. గతంలో నాటిన మొక్కలు చనిపోయిన, వంగిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటడానికఇ చర్యలుచేపట్టాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు గుంతలు తవ్వే పనులను అప్పగించి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ అడవుల జిల్లాగా పేరుగాంచిందని, జిల్లాలో అడవులను , పచ్చదనాన్ని సంతరించుకుని పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజల సహకారంతో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటి అధికారులకు తగు సలహాలు, సూచనలు చేశామన్నారు. అనంతరం గోపాల్‌పేట్‌ఖ, సోనాపూర్ పల్లె ప్రకృతి వనంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ప్రకృతి వనంలో సంరక్షిస్తున్న మొక్కల వివరాలను, సాంకేతిక సలహాలు అందించాలని జిల్లా అటవీ శాఖ అధికారికి సూచించారు. పొనికి చెట్లు నాటడం వల్ల కొయ్య బొమ్మలకు ప్రసిద్ధిగా నిర్మల్ జిల్లా కళాకారులకు ఉపాధి జరుగుతుందన్నారు. గోపాల్‌పేట్, సోనాపూర్‌తాండ, చించోలి(బి) గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని స్మశాన వాటికలు నిర్మాణలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విజయలక్ష్మి, డిఎఫ్ఓ, ఏపిడి ఓస ప్రసాద్, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, జిల్లా రైబాసా అధ్యక్షుడు నల్ల వెంకట్‌రాంరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు అల్లోల మురళీధర్‌రెడ్డి, అడెల్లి చైర్మెన్ అయిటి చందు, ఎంపిడివో సరోజ, ఎంపివో తిరుపతిరెడ్డి, ఏపివో లక్ష్మారెడ్డి, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో కేసీఆర్, ఐకెఆర్‌లు ఇక ఇంటికే..

**- డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు**

**- కొనసాగుతున్న వస్తున్న మీకోసం పాదయాత్ర**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సీఎం కేసీఆర్, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాలనపై ప్రజలు విసిగి పోయారని, వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపేందుకుసిద్ధం అయ్యారని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. లక్ష్మణచాంద మండలంలోని ధర్మారం, పొట్టపెల్లి, కనకాపూర్ గ్రామాల్లో శనివారం రెండవ రోజు వస్తున్న మీకోసం పాదయాత్ర కొనసాగింది. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ వారికి కాంగ్రెస్ పార్టీ అమలు చేసే పథకాలు, మేనిఫెస్టో వివరిస్తూ యాత్రను కొనసాగించారు. అడుగడునా ప్రజలు బ్రహ్మరథం



పట్టారు. మంత్రి ఐకెఆర్ పాలనకు విసిగి పోయామని, మీలాంటి నాయకుడు కావాలంటూ మహిళలు తిలకం దిద్ది ఆశీర్వ దించారు. నిర్మల్ నియోజకవర్గంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్ని మండలాలకు తన కుటుం బీకులను ఇంచార్జిలుగా నియమించి దోచు కుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు డబ్బు సంచులతో రాజకీయం చేయాలని చూస్తోందని విమ ర్శించారు.

**కోతి దేవుని ఆలయంలో పూజలు....**

వస్తున్న మీ కోసం పాదయాత్రలో భాగంగా పీచర ధర్మారం గ్రామాల మధ్యగల కోతి దేవుని ఆలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆయనకు ఆశీర్వ చనాలు అందించారు. ఈ కార్య క్రమంలో నాయకులు రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.



# మరోమారు బిఆర్ఎస్ సర్కారు రావడం ఖాయం

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి:** తెలంగాణలో మరోమారు బిఆర్ఎస్ సర్కారు రావడం ఖాయమని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ధీమా వ్యక్తం చేశారు. మరోసారి చెన్నూర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించిన తర్వాత తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన బాల్క సుమన్‌కు మంగళ హారతులు, డప్పుచప్పుళ్లు, బతుకమ్మలతో బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు స్వాగతం పలికారు. ఇందారం





మొదలుకొని జైపూర్, భీమారం, చెన్నూర్ మీదుగా కొనసాగిన వేలాది మంది కార్యకర్తలతో కొనసాగిన ప్రజా ఆశీర్వాద ర్యాలీ విజయోత్సవ ర్యాలీని తలపించింది. చెన్నూర్ అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహాలనికి పూలమాల వేసిన అనంతరం నిర్వహించిన సభలో ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 82శాతం ప్రజలు బిఆర్ఎస్ కే ఓటేస్తారని సర్వేలు చెబుతున్నాయని, చెన్నూర్ బిఆర్ఎస్ కంచుకోట అని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. చెన్నూర్ రాష్ట్రంలోనే గొప్ప నియోజకవర్గంగా మారుతుందన్నారు. నాలుగు కోట్లతో నాలుగు ఎకరాల్లో చెన్నూరు బస్సు డిపోను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి రవాణా వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. 80 కోట్లతో మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నామని, రానున్న రోజుల్లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభి స్తామన్నారు. చెన్నూర్ పట్టణం నడిబొడ్డున నిర్మిస్తున్న 50పడకల ప్రభుత్వ దవాఖాన త్వరలో ప్రారంబి స్తామని, పట్టణానికి అనుకొని నిర్మిస్తున్న వంద పడకల దవాఖన పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని, ముఖ్య మంత్రి కేసీఆర్ ఆశీస్సులతో 1658 కోట్లతో నియోజక వర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులు త్వరలోనే ప్రారంభి స్తామన్నారు. గత పాలకులు చెన్నూర్ నియోజక వర్గాన్ని పట్టించు కోలేదన్నారు. దొంగ సర్వేలతో ప్రజలను తప్పుదొవ పట్టించడానికి ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, ఉమ్మడి ఆదిలా బాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే



నల్లాల ఓదెలు, మాజీ ఫిల్మ్ డెవలప్‌మెంటన కార్పొరేషన్ చైర్మన్ రామ్మోహన్ రావు, ఖానాపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి భూక్యాజాన్సన్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*కడెం, ప్రభాతవార్త :*



చట్టాలపై ప్రతీ ఒక్కరు తప్ప కుండా అవగాహన కలిగి ఉండా లని ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జితిన్ కుమార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి జితిన్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరికి ఎటువంటి సమస్యలు ఉన్న కోర్టును ఆశ్రయించాలని లేదా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కానీ క్షణికావేశాలతో చట్టాలను తమ చేతిలోకి తీసుకుని నేరాలకు పాల్పడవద్దని కోరారు. కోర్టులో ప్రతీ ఒక్కరికి న్యాయం తప్పక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి లక్ష్మణ్, న్యాయవాదులు విని రమణ రావు, వెంకట్ మహేంద్ర, బాశెట్టి శివ, ఏఎస్ఐ భీంరావు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ని కలిసిన నాయకులు

*కడెం, ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, కడెం మండల రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో త్వరలో కాబోయే ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు భుక్య జాన్సన్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూలదండ వేసి శాలువకప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఆత్మకమిటి చైర్మెన్ కానూరి సతీష్, సర్పంచ్‌లు ఆకుల బాలవ్వ- లచ్చన్న, జడ రాజమణి, ఇందూర్ కుర్ర లక్ష్మి, లక్ష్మణ్, లావణ్య, తఇరుపతి, ఉడుంపూర్ ఉప సర్పంచ్ శ్రావణ్, అంబారిపేట్ ఎంపిటిసి కట్ల సాగర్, సోషల్ మీడియా ఇంచార్జి ఎండి హసీబ్, గ్రామ కమిటి అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ మండల వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఏలేటి మహేశన్న

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



దిలావర్‌పూర్ మండలం సాంగ్వీ గ్రామంలో శ్రీ మాతాన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయ 3వ వార్షికోత్సవంలో కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కల రమణరెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, సర్పంచ్ అచ్యుత్ రావు, సామ రాజేశ్వర్‌రెడ్డి, వీరేష్, వొడిసెల అర్జున్, శైలేశ్వర్, నాయుడి మురళీధర్‌తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్బరీ మొక్కల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన విజేత పాఠశాల విద్యార్థులు

*కడెం, ప్రభాతవార్త :*



ఖానాపూర్ మండలంలోని విజేత పాఠశాల విద్యార్థులు కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్‌లో గల మల్బరీ మొక్కల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి మల్బరీ మొక్కల పెంపకం, వాటి సంరక్షణను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పుస్తకంలో నేర్చుకున్న అంశాలను ఇలాప్రాజెక్టు పద్ధతిన వివరించడం ద్వారా పిల్లల్లోని సృజనాత్మకతను మెరుగుపర్చవచ్చని పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. వనంలో విద్యార్థులు ఎంతో చక్కగా మల్బరీ మొక్కల పెంపకం, వాటి ద్వారా ఉన్న ఉపయోగాలను అధికారుల నుంచి తెలుసుకుని, నోట్స్ రాసుకున్నారు. ఈ వివరాలు అన్నింటిని సేకరించి ప్రాజెక్టు తయారుచేసి పాఠశాలలో అందిస్తామని విద్యార్థులు అన్నారు. ఇందుకు సహకరించిన అధికారులకు విజేత పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మల్బరీ మొక్కల ఉత్పత్తి కేంద్ర అధికారులు తెలిపారు. ఇందులో మల్బరీ మొక్కల ఉత్పత్తి కేంద్ర అధికారులు, ఉపాధ్యాయులు సుధాకర్, సుష్మిత విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి వృక్షార్చన అద్భుతమైన కార్యక్రమం

**- జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్‌రావు రాథోడ్**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హరిత హారం కార్యక్రమం ఒకరోజు కోటి మొక్కలు నాటడంలో భాగంగా 300 ఆయిల్‌ఫామ్ మొక్కలను బోరిగాం గ్రామంలో అయ్యిండ్ల సాయన్న తోటలో నాటడానికి జిల్లా ఉద్యాన అధికారి శ్యామ్ రావు రాథోడ్, ఉద్యాన అధికారి అలియా ఫాతిమా, సర్పంచ్ చిన్నోళ్ల రాజారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్దాపూర్ శేఖర్, ఆయిల్ ఫామ్, ఏరియా మేనేజర్, క్లస్టర్ ఆఫీసర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది

**-సిసిసి నస్పూర్ ఎస్సై ఎం.రవి కుమార్**

**-మహిళల భద్రత, సైబర్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు**

నస్పూర్, ప్రభాతవార్త



మహిళల రక్షణకు పోలీస్ శాఖ ఎప్పుడు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని సిసిసి నస్పూర్ ఎస్సై ఎం.రవి కుమార్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల భద్రత-పోలీసుల బాధ్యత కార్యక్రమంలో భాగంగా సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భద్రత, సైబర్ నేరాలు, రోడ్‌సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన, షీ టీమ్స్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిసి నస్పూర్ ఎస్సై మాట్లాడుతూ మహిళలు, ఆడపిల్లల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన చట్టాలను తెలుకోని ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. మహిళలు, విద్యార్థుల రక్షణ కోసం షీ టీమ్స్, హాక్ ఐ యాప్, సురక్షితమైన ప్రయాణం కోసం అభయ యాప్‌ల ఏర్పాటుతో పాటు నేరాల నియంత్రణకు పోలీసు శాఖ కృషి చేస్తుందని పోలీసులకు ప్రజలందరు సహకరించాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు సైబర్ పై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించా లన్నారు. విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని, వాహ నాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండేలా, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్, కారులో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు పోలీసులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో సీసీసీ నస్పూర్ ఎస్సై సంతోష్, పోలీస్, సైబర్ క్రైమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనములకు పాల్పడుతున్న ఐదుగురు నిందితుల అరెస్ట్

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలో గత కొంతకాలంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను శనివారం మందమర్రి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. స్థానిక మందమర్రి ఎస్సై తన సిబ్బందితో రామన్ కాలనీ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రామన్ కాలనీ రైల్వే బ్రిడ్జి వద్ద నిందితులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వారు చెప్పిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణంలో ఈ సంవత్సరం మే నుండి జరుగుతున్న వరుస దొంగతనాలకు వీరే కారణమని అన్నారు. నిందితులు పదో తరగతి వరకుఎ చదువుకొని మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. వారు అనుకున్న ప్రకారమే 28/5/23 వెంకటేశ్వర టెంపుల్ ఏరియాలో తాళం వేసి ఉన్న ఇంటిని తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి 20వేల రూపాయలను దొంగిలించడం జరిగిందని అదేవిధంగా జూలై మూడో వారంలో పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఇంట్లోకి చొరబడి ఆరు తులాల బంగారం నగలు దొంగి లించారని, అదేవిధంగా ఆగస్టు మొదటి వారంలో వెంకటేశ్వర టెంపుల్ ఏరియాలో పట్టపగలే ఒకరి ఇంట్లో చొరబడి వెండి సామాన్లు 6000 రూపా యల నగదును దొంగిలించారని అదే విధంగా సిఐఎస్ఎఫ్ కాలనీలో తాళం వేసిన ఇంట్లో తాళం పగలగొట్టి ప్రవేశించి బంగారం, వెండి నగలు ఒక ఇత్తడి కొప్పెర దొంగతనం చేయడం జరిగింది. 21/08/23 రోజు రాత్రి కమిటీ హాల్ ఏరియా లోని ఒక ఇంట్లో ప్రవేశిచి ఒక టీవి, సెల్‌పోన్ దొంగిలించారని తెలిపారు. నిధులను అరెస్ట్ చేసే సమయంలో నిందితుల వద్ద నుండి ఒక స్కూటీ మోటారు సైకిల్ రెండు టీవీలు ఆరు తులాల వెండి నగలను స్వాధీన పరుచుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుల పేర్లు మందమర్రికి చెందిన 01) చెప్యాల వివేకం/సన్నీ, 02) దుర్గం గణేష్/పాపి,03) గుడెల్లి సాయికుమార్,04) దాసరి వినోద్, 05) దుర్గం సందీప్/బబ్లు,06) మేడిపల్లి అజయ్‌లు గుర్తించారు. ఈ కేసుని సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఐపిఎస్ డిఎస్‌పి మంచిర్యాల పర్యవేక్షణలో పి.సదయ్య ఏసిపి బెల్లంపల్లి, జి.మహేందర్ రెడ్డి సిఐ, మందమర్రి ఆధ్వర్యంలో పనిచేసిన పి.చంద్ర కుమార్ ఎస్సై మందమర్రి, హెడ్ కానిస్టేబుల్, పి.అజయ్ కుమార్, కానిస్టేబుల్, ఎన్.సంపత్, ఎన్ .మహేష్, టి.రవి, వి.అనిల్ కుమార్, రాము, సురేందర్, హోంగార్డు రవికుమార్‌లను డిసిపి అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని శ్రీరాం పూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల్లో భాగంగా శనివారం ఇందా రం ఉపరితల గని ప్రాంగణంలో జీయం బి.సంజీవ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీయం మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత వజ్రోత్స వాల్లో భాగంగా శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో 30వేల మొక్కలు నాటుతున్నట్టు, శ్రీరాంపూర్ ఏరియాలో పదివేల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఇందారం ఉపరితల గని పై 1000 మొక్కలు నాటామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం నిరంతరంగా మొక్కలు నాటడం, సంరక్షించడం కొనసాగిస్తుందని భావితరాలకు మంచి పర్యావరణం అందించడంలో సింగరేణి యాజమాన్యం కీలక పాత్ర పోషిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందారం ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, ఏరియా రక్షణాధికారి శ్రీధర్‌రావు, డీజీయం (పర్స నల్) పి.అరవిందరావు, క్వాలిటీ మేనేజర్ కె వెంకటేశ్వర రెడ్డి, గని మేనేజర్ బ్రహ్మాజీ రావు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మందమర్రి ఏరియా జియం

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి జియం కార్యాలయంలో జియం ఏ.మనోహర్ ఆధ్వర్యంలో అన్ని గనుల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియాలో ఉన్న గనుల వారీగా నిర్శేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సమిష్ట కృషితో అధిగమించాలని అన్నారు. అదేవిధంగా ఓపెన్ కాస్ట్ గనులలో నిర్ధేశిత ఓ.బి తీసివేత పనులను గురించి ఉత్పత్తి చేసిన బొగ్గు రవాణాను సక్రమంగా రవాణా చేయవలసిన ఆవశ్యకత పై సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు తెలియజేశారు. అదేవిధంగా అన్ని గనులకు కావలసిన యంత్రాలు యంత్రాల సామాగ్రి ఎలక్ట్రికల్ మిషనరీ మొదలగు వాటి గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అవగాహన వారోత్స వాల పోస్టర్లను జియం ఏ.మనోహర్ సింగరేణి అధికారులు ఆవిష్కరించారు. నవంబర్ 15వరకు విజిలెన్స్ అవగాహన వారోత్స వాలు నిర్వహించాల్సిందిగా సెంట్రల్ విజిలెన్స్ విభాగం ఉత్తర్వులు జారీ చేసిందని జియం ఏ.మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, ఏరియా పర్స నల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీజియ ఐఈడి రాన్న, ఏజియం ఈఅండ్ ఎం.నాగరాజు, కెకె ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, శాంతిఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్ కుమార్, సిఎంఓఏఐ అధ్యక్షులు పైడిశ్వర్, డిజియం సివిల్ శ్రీనివాసులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.




# మంచిర్యాల వార్త

## కవి సమ్మేళనం ఆహ్వానం

**-జిల్లా సాహితీ సంరక్షణ సమితి**

మంచిర్యాల, ప్రభాతవార్త

జిల్లా సాహితీ సంరక్షణ సమితి మంచిర్యాల ఆధ్వర్యంలో ఆగస్టు మాస రెండవ సమావేశం ఆదివారం ఉదయం 10గం॥లకు కృష్ణవేణి స్కూల్(ఫ్లైఓవర్) బ్రిడ్జి మంచిర్యాల నందు నిర్వహించబడునని కవి సమ్మేళనం అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు విభాగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల డాక్టర్ యం.వి పట్వర్ధన్నే సంస్థ ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్ ఎడారి పూలు పుస్తక పరిచయము, వారి కథారచన పై ప్రసంగం ఉంటుందని కావున సాహిత్యాభిమానులు కవులు రచయితుల అధిక సంఖ్యలో పాల్గొని సాహితీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష/ప్రధాన కార్యదర్శి దండనాయకుల వామన్ రావు అల్లాడి శ్రీనివాస్ జిల్లా సాహితీ సంరక్షణ సమితి మంచిర్యాల వారు ఆహ్వానించారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలి

**-జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి బి.శేషాద్రి**

నస్పూర్, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు ప్రతి ఒక్కరు నాటాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి కోరారు. శనివారం నస్పూర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య వజ్రోత్స వాల్లో భాగంగా శనివారం గ్రామీణ ప్రాంతాల్లో 750 మొక్కలు, మున్సిపాలిటీల్లో 3వేల మొక్కలు కలిపి మొత్తం మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 3లక్షల మొక్కలు నాటుతున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఇప్పటికి 8 సార్లు చేపట్టి రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. అనంతరం నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి 6 మొక్కలు పంపిణీ చేస్తున్నామని, మున్సిపల్ బడ్జెటన 10శాతం నిధులు పచ్చదనం పెంపొందించడానికి కేటాయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు 24 యూనిట్లు గొర్రెల పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలం లోని వెంక టాపూర్ గ్రామంలో శనివారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 24 యూనిట్ల గొర్రెలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు రామ్‌రెడ్డి, సర్పంచ్ సాయినాథ్, ఎంపిటిసి గంగాధర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జి. గంగాధరయ్య, సహాయ సంచాలకులు డా.సురేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### ... తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాగజ్‌నగర్ మండల తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంతో పాటు మండలంలోని ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అదే విధంగా ఓటరు లిస్ట్‌లో వివరాలు తప్పుగా ఉంటే సరిచేసుకోవచ్చని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని వారి వద్ద ఫారం 6,7,8 దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఓటరు జాబితాలో పేరు, చిరునామా, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేజీబీవి విద్యాలయాల్లో కేర్‌టేకర్లను నియమించాలి

### ... పీఆర్‌టియూ టీఎస్ డిమాండ్

కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూటీఎస్ కాగజ్‌నగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎనగంటి భిక్షపతి, ప్రతిపాక శ్రావన్‌కుమార్ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎటుకూరి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేజీబివి విద్యాలయాల్లో ప్రభుత్వం కేర్‌టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం పీఆర్‌టియూ టీఎస్ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు పర్వ చంద్రశేఖర్ మాట్లాడుతూ కేజీబీవి బోధన, బోధనేతర సిబ్బందికి కనీస బేసిక్ పే అమలు చేయాలని కోరారు. అదే విధంగా కేజీబివి ఉపాధ్యాయులకు ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులతో సమానంగా సెలవులు ఇవ్వాలని కోరారు.కేజీబివి విద్యాలయాల్లో రెండవ ఏఎన్ఎం పోస్టు మంజూరు చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదులో విద్యాలయ ప్రత్యేక అధికారిని రమాదేవి, సీఆర్‌టిలు జ్యోతి రాణి, నిర్మల, రజిత, స్వాతి, విజయలక్ష్మి, పీజీసీఆర్టిలు హారిక, స్వప్న కుమారి, స్నేహ, లావణ్య, సంఘ మంత్రి సునంద, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆసిఫాబాద్ , ప్రభాతవార్త :



అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎలక్ట్రోల్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కడెం సురేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ స్టేషన్లను నాయబ్ తహసీల్దార్ పోచయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని బీఎల్ఓకు సూచించారు. ఈనెల 27న ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడంతో ఆపటు ఓటర్ లిస్ట్‌లో వివరాలు తప్పుగా ఉంటే సవరణ చేసుకోవచ్చని తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదుచేసుకోవాలని అదే విధంగా 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏళ్లు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

## ఈనెల 29న నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :



వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియూ) నాయకులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి చాంద్ పాషా పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఐఎఫ్‌టియూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించే మహాధర్నాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాకు సంబంధించిన ప్రతులను సంఘం నాయకులతోకలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు పోశం, శ్రీనివాస్, కుమార్, పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాయకులు విలాస్, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఘనంగా స్వాతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు

వాంకిడి , ప్రభాతవార్త :



వాంకిడి మండలంలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు,ప్రజలు కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను చూతబూని దేశభక్తిని చాటారు. వాంకిడి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీపీ ముండే విమల బాయి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా మొక్కలు నాటడం సంతోషంగా ఉందని, మొక్కలే మనకు జీవనాధారం అని, నాటిన మొక్కలు బ్రతికించుకోవడం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండే తుకారాం, ఉప సర్పంచ్ కల్లూరి పవన్ సాయి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ దోలకాసి అధ్యాపకులు, అటవీ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు హరితహారంలో భాగంగా స్మశాన వాటికలో మొక్కలు నాటిన సిర్పూర్ (టి) సర్పంచ్ తఫియా పర్వీన్. ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్కని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ ఆర్ఓ మునవీర్, ఐకెపి ఏపీఎం దుర్గయ్య, వార్డు సభ్యులు ఇఫ్రాత్ హుస్సేన్, మోహిజ్, ఏపీఓ రాంమోహన్, టీఏ గడ్డం శ్రీను, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, నాయకులు అస్లం బిన్ అబ్దుల్లా, బోర్మెట్ మోహనన, ఐకెపి సీసీ రాజు, నాగరాణి, వీఓఏలు గ్రామ సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

## కూలిపోయిన వంతెనకు మరమ్మత్తులు చేపడుతాం

### - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

పెంచి, ప్రభాతవార్త :

గురువారం రాత్రి రోడ్డుపై పసుపుల గ్రామం సమీపంలోని వంతెన వద్ద మహిళ ప్రసవించిన ఘటన నేపథ్యంలో శనివారం రోజున జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పెంచి మండలంలో పర్యటించి గత సంవత్సరం వరదలో కొట్టుకుపోయిన వంతెనను పరిశీలించారు. కూలిన వంతెన మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సదరు ఆదివాసి మహిళ గంగామణి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని పండ్లు పంపిణీ చేశారు. గంగామణికి పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యాధికారులు కలెక్టర్‌కి తెలుపగా మారుమూల గ్రామాలలో ఉన్న మహిళలను ప్రసూతి సందర్భంలో వారం రోజుల ముందు హాస్పిటల్‌కు వచ్చేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం పెంచి మండలంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంలో భాగంగా మొక్కను నాటారు. గ్రామస్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సదరు సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ పీఆర్ శంకరయ్య, పెంచి రేంజ్ అటవీ అధికారులు, జడ్పీటిసి జానుబాయి, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన కుమ్మరి రవళిక అనే నిరుపేద విద్యార్థికి సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన కుమ్మరి సతీష్ కీరన్మయి దంపతుల కూతురు రవళిక సిద్దిపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతోంది. మొదటి సంవత్సరం హాస్టల్ ఫీజును రూ.24 వేలు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చెల్లించారు. శనివారం విద్యార్థినిని తల్లిదండ్రులు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు కలిసి విన్నవించగా ఎమ్మెల్యే స్పందించి రెండవ సంవత్సరం హాస్టల్ ఫీజు రూ. 24 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి రవళిక తల్లిదండ్రులకు కూలీ పని చేస్తూ కుమార్తెను కష్టపడి చదివించడం సంతోషకరమని అన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పట్టుదలతో చదువుతోని ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని విద్యార్థినిని ఆకాంక్షించారు. ఫీజు చెల్లించిన ఎమ్మెల్యేకు విద్యార్థిని తల్లిదండ్రులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**-నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**

**-ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ అన్నారు. ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మాట్లాడారు. కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్, ఎఫ్ఆర్ఓ అనితా, ఎంపీడీఓ తిరుమల, మాజీ వైస్ ఎంపీపీ సలీముద్దీన్, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, ఉట్నూర్ మాజీ సర్పంచ్ బోంతా ఆశారెడ్డి, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, దావుల రమేశ్, ప్రభాస్‌నాయక్, గంగారాం నాయక్, బీఆర్ఎస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## విద్యార్థులకు అండగా నేనెప్పుడూ ఉంటా

**-బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

**-విద్యార్థుల కోసం రూ.55000 అందజేత**




**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
విద్యార్థులకు సేవ చేయడం అంటే నా అదృష్టంగా భావిస్తున్నానని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం రూ.15వేలు శ్రీనివాస్‌రెడ్డి, రూ.5వేలు రైతుబంధు అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి మొత్తం 20వేల విలువ గల ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్‌రెడ్డి తన సొంత డబ్బులతో రూ.40000 వేలతో షూస్‌ను విద్యార్థులకు అందజేశారని తెలిపారు. స్వతంత్ర దినోత్సవం రోజు పిల్లలకు ఆట వస్తువులు కావాలని ఆడిగిన వెంటనే మరోసారి రూ.15వేలు అందజేశారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా షూస్ కోసం 5వేలు ఇచ్చిన జీవన్‌రెడ్డి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఎలుగు చంటి, ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, స్వామిరెడ్డి, లక్ష్మణ్‌రావు, దేవన్న, ఉపాధ్యాయుల మురళీధర్, రాజేందర్, సుమలత, మచ్చేందర్‌రెడ్డి, రాకేష్, నాగేష్ పాల్గొన్నారు.

## చప్రాలలో హరితహారం కార్యక్రమం



**బేల, ప్రభాతవార్త:**
మండలంలోని చప్రాల గ్రామ పంచాయతీలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత మనోహర్ పాల్గొన్నారు. మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం అనేకమైనటువంటి కార్యక్రమాలు చేపట్టిందని, వాటిలో ముఖ్యమైనది హరితహారం కూడా అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, ఎంపీఓ సమీర్ అహ్మద్, గ్రామ సర్పంచ్ మేస్రామ్ దవ్లత్, నాయకులు గంభీర్ ఠాక్రే, ప్రమోద్‌రెడ్డి, యాసం సతీష్, పంచాయతీ సెక్రటరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్నమిత్రుడిని ఆదుకోవాలని వినతి



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
వారం క్రితం జరిగిన నాగపూర్ ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై నిరుపేద కుటుంబానికి అసరగా నిలబడాలని ప్రజ్ఞశీల్, వారి మిత్ర బృందం చేపట్టిన నిదుల సేకరణకు మంచి స్పందన వచ్చి దాతల సహకారంతో సుమారుగా 71000 సమకూరడం జరిగిందని, జిల్లా జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్‌కి చెప్పడం జరిగింది. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్న నితిన్‌కి మెరుగైన చికిత్స అందించి ఆదుకోవాలని జడ్పీ చైర్మన్‌ను వారు కోరారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడిన చైర్మన్ ప్రయివేట్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్స కోసం ట్రీట్మెంట్ ఎస్టిమేషన్ రిపోర్టు అందించాలని తప్పకుండా మెరుగైన చికిత్స అందిస్తానని కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## న్యూట్రిషన్ కిట్స్ అందజేసిన వైస్ ఎంపీపీ



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రవేశ పెట్టిన కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్‌ను శనివారం షాంపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైస్ ఎంపీపీ ధవులే బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణిరాజేశ్‌లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో స్త్రీ శిశు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. న్యూట్రిషన్ కిట్ ద్వారా గర్భిణులకు రక్తహీనత కలిగిన మహిళలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఈకార్యమ్రంలో డాక్టర్ సందీప్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, భూపతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీ టవర్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
వెనకబడిన ప్రాంతమన్న ముద్రను చేరిపివేసే విధంగా ఎమ్మెల్యే జోగురామన్న కృషితో ఆదిలాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో నలబై కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఐటీ టవర్ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అధికారులకు విస్తృత సూచనలు చేశారు. ఫిబ్రవరి వరకు ఐటీ టవర్ అందుబాటులోకి వచ్చేలా పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ ఆవుల వెంకన్న, నాయకులు సునీల్, కలీమ్ పాల్గొన్నారు.

## మడావి దేవరావు మృతి సహకార సంఘానికి తీరని లోటు



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ మడావి దేవరావు మృతి సహకార సంఘానికి, వారి కుటుం సభ్యులకు తీరని లోటని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డోంగ్రే మారుతి పటేల్ అన్నారు. డైరెక్టర్ మడావి దేవరావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శనివారం మండలంలోని డోంగర్‌గావ్ గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. మడావి దేవరావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలనికోరారు. ఇందులో సహకార సంఘం డైరెక్టర్ మోరే దిలీప్, సహకార సంఘం సీఈఓ ధర్మసింగ్, అసిస్టెంట్ సీఈఓ తుమ్మల సునీల్ ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మార్వో



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఇటీవల బదిలీలో భాగంగా తలమడుగు మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్‌మోహన్ మండలంలోని బరంపూర్ గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం మొదటిసారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా తహసీల్దార్ మొదటిసారిగా ఆలయానికి రావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈకార్య క్రమంలో మాజీ జడ్పీటీసీ బాబన్న, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆయుర్వేద మెడికల్ క్యాంపు



**బేల, ప్రభాతవార్త:**
మండలంలోని పాఠన్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫైజుల్లా ఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో అనేక వ్యాధులతో బాధపడుతున్న గ్రామస్తులు వచ్చి వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను చెకప్ చేయించుకొని ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, ఫార్మాసిస్ట్ సుమన్, సీఎస్సీ అశోక్, ఆశ వర్కర్ మోరే బబితా పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసమే హరితహారం

## జిల్లా కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

భావితరాల భవిష్యత్ కోసమే హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఒక రోజు కోటి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్, పట్టణంలోని ఆదర్శ నగర్‌లో నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అదనపు కలెక్టరన దీపక్ తివారి, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్భుతమైన కార్యక్రమాన్ని సీఎం కేసిఆర్ ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను చేపట్టిందని భావి తరాల భవిష్యత్ కోసం ఈ హరితహార కార్యక్రమం ఎంతగానో ఉపయోగడపతుందని అన్నారు. ప్రతీ ఒక్కరు నాటు పర్యావరణానికి పాటు పడాలని అన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హరితతహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని నిర్వహించి సీఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ, గ్రీనరి శాతం ఘనంగా పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ విజయ్‌కుమార్, తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, పట్టణ ఎస్‌హెచ్‌ఓ బుద్దే స్వామి, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు,టౌన్ ఎస్‌ఐ చంద్రశేఖర్, రూరల్ ఎస్‌ఐ సోనియా, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 13బి. అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పన, రెండవ ఓటరు జాబితా సవరణపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రతీ నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యాచరణపై పక్కా ప్రణాళిక తయారు చేయాలని, యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. శనివారం రోజు హైదరాబాద్ నుంచి ఆయన రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి శాసనసభకు జరుగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల దృవీకరణ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల జాబితా వివరాలను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని ప్రతీ మండలంలోని తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాల వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకుని దృవీకరించాలని ఈఆర్‌ఓలకు ఆదేశించారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్ల ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి అందించాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు అసెబ్లీ నియోజకవర్గం పరిధిలోని రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ కేంద్రాల వారీగా జనాభా ఓటర్ల నిష్పత్తి, లింగ నిష్పత్తి , ఓటర్లలో యువ ఓటర్ల నమోదుపై దృష్టి సారించి వారి నిష్పత్తి సమాచారం అందించాలని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మేర జనాభా ఓటరు నిష్పత్తి, లింగ నిష్పత్తి ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిశోర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కోసం మొక్కలను కాపాడుకుందాం

**ముధోల్, ప్రభాతవార్త :**

భవిష్యత్తు కోసం మొక్కలను కాపాడుకుందామని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ముధోల్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో కోటి వృక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముధోల్ సర్పంచ్ రాజేంధర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖాలీద్, సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, అధికారులు ఎంపిడివో సురేష్‌బాబు, సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై సాయికిరణ్, పంచాయతీ ఇవో పవన్‌కుమార్, ఏపివో శిరీష, కళాశాల ప్రిన్సిపాల్ వార్డు సభ్యులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాన్సన్ నాయక్‌కు సన్మానించిన పెంబి మండల సర్పంచ్‌లు

**పెంబి, ప్రభాతవార్త :**

ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా భుక్యా జాన్సన్ నాయక్ ఇటీవల ఖరారు అయిన నేపథ్యంలోపెంబి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని జాన్సన్ నాయక్‌కు పూర్తి మద్దతును ప్రకటించారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, మహేంధర్, విలాస్, తానాజీ, రాజు, శ్రీనివాస్, జాన్సన్ నాయక్, పెంబి టీం సభ్యులు, గోదూరి సరోజ, మల్లేష్, మహేంధర్, ధర్మేంధర్, పాల్గొన్నారు.

## అదుపు తప్పిన బస్సుతో తప్పిన ఘోర ప్రమాదం



**జైనూర్, ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని కెరమెరి ఘాట్లో శనివారం ఆర్టీసి బస్సు అదుపుతప్పి రోడ్డు దిగడంతో ప్రయాణికులకు ఇద్దరికి గాయాలైనట్లు ఘోర ప్రమాదం తృటిలో తప్పఇందని ప్రయాణికులు, జైనూర్ ఎస్‌ఐ సందీప్‌కుమార్ తెలిపారు. ఆర్టీసి బస్సు ఆసిఫాబాద్ నుండి ఆదిలాబాద్‌కు వెళ్తుండగా కీరమైన ఘాటు ప్రాంతంలో సింగిల్ రోడ్డు ఉండడం వల్ల ఎదురుగా వస్తున్న బస్సుకు సైడ్ తీసుకోబోయి అదుపుతప్పి రోడ్డు దిగిందని టేకు చెట్టుకు ఒరిగి బస్సు ఆగిందని లేకుంటే బస్సు పల్టీలు కొట్టి పెద్ద ప్రమాదం జరిగేదని ఎస్‌ఐ సందీప్‌కుమార్ తెలిపారు. తమకు సమాచారం రాగానే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ ఇద్దరికి ఆసుపత్రికి పంపించి ప్రయాణికులను వేరే బస్సులో పంపిచామని ఎస్‌ఐ తెలిపారు. సింగిల్ రోడ్డు వల్ల రోడ్డు పక్కన బురద ఉండడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు దిగిందని ఎస్‌ఐ తెలిపారు. ఘాట్ ప్రాంతంలో రోడ్డు వెడల్పు చర్యలు తీసుకోవడం వల్ల ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు తప్పడం లేదని ప్రజలు పేర్కొన్నారు.

## వృక్షాలే మానవ మనుగడకు మూలం

**బెజ్జూర్, ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ఆవరణలో శనివారం కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మండలం లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కుశ్నపల్లి, ముంజంపల్లి ఆయా గ్రామాల సర్పంచ్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టి ప్రతీ పథకం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని, మానవాళి మనుగడకు చెట్లు ఎంతో ముఖ్యమని కావు నాటిన మొక్కలన్నీటిని కాపాడుకోవాలని వారన్నారు. జడ్పిటిసి పంద్రం పుష్పలత, ఎంపిడిఓ మాదవి, ఎంపిఓ రమేష్‌రెడ్డి, ఎఫ్ఆర్ఓ దయాకర్, కోఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, సర్పంచ్‌లు అన్సర్ హుస్సేన్, శేఖర్, వడ్డేపల్లి లావణ్య, ఎంపిటిసిలు పర్వీన్ సుల్తానా, శ్రీనివాస్, లావణ్య, ఎంపిపిలు పీర్వన్ సుల్తానా, శ్రీనివాస్, నాయకులు డోకే వెంకన్న, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, తెలంగాణ జావీద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో పల్లె పల్లె కాంగ్రెస్ కార్యక్రమం

**జైనూర్, ప్రభాతవార్త :**

మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గణేష్ రాథోడ్ ఆదేశాల మేరకు మండల నాయకులు పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోఇన చింతకర్ర అద్దేశారా, అనార్పల్లి, దాబోల్లి, పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు పర్యటించారు. పంట చేనులలోకి వెల్లి రైతులకు డిక్లేరేషన్ పత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ వ్తే జరిగే మేలును ప్రజలకు అవగాహనా పరుస్తూ ఊరూరా పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్త 500లకు గ్యాస్ సిలిండర్, రెండు లక్షల మాఫి, రైతుబంధు 15 వేలు, కౌలు రైతులకు 12 వేలు ఇస్తుందని ప్రజలకు కాంగ్రెస్ వస్తేనే మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండుగల మహేష్, బ్లాక్ ప్రెసిడెండ్ బాబు పఠాన్, సీనియర్ నాయకులు, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## సదుర్గురు పూలాజీ బాబా జన్మదిన వేడుకలకు ఆహ్వానం

**జైనూర్, ప్రభాతవార్త :** మండలంలోని పట్నాపూర్ సిద్దేశ్వర సంస్థల్లో ఈ నెల 30న నిర్వహించే శ్రీ శ్రీ పరమాంస సద్గురు పూలాజీ బాబా 99వ జన్మదిన వేడుకలకు హాజరుకావాలని శనివారం సిద్దేశ్వర సంస్థన్ అధ్యక్షలు ఇంగిలే కేశవ్, కమిటి సభ్యులు మహారాష్ట్రంలోని యూత్మాల్లో ఇండియన్ కాంగ్రెస్ ట్రైబల్ చైర్మన్ మోగే శివాజి రావుకు ఆహ్వాన పత్రం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ వేడుకల్లో పాల్గొంటానని తెలిపినట్లు వారు తెలిపారు. చైర్మన్ కలిసిపిన వారిలో సిద్దేశ్వర సంస్థ కమిటి అధ్యక్షులు ఇంగిలే కేశవ్, కార్యదర్శిలు దుర్రే సుభాష్, విష్ణు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ వర్కర్లు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, కంప్యూటర్ ఆపరేటర్లు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, వాటర్ సప్లై, ఎలక్ట్రీకల్ వర్కర్లు, బిల్ కలెక్టర్‌లు,సిస్టం మేనేజర్, అసిస్టెంట్స్, ఆటో డ్రైవర్లు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో సుమారు 15 నుండి 20 సంవత్సరాల వరకు ఔట్‌సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా జీవితాలో ఏర్పడతాయని ఆశతో మేమంతా తెలంగాణ ఉద్యమంలో, సకల జనుల సమ్మెలో కీలకంగా పాల్గొన్నామని అన్నారు. సీఎం కేసిఆర్ తమను గుర్తించి మున్సిపల్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ పద్దతిలో పనిచేసే వర్కర్ల శ్రమను గుర్తించి మాకు నిజమైన భరోసాను కల్పించే వరకు మున్సిపల్ కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ వర్కర్లను రెగ్యూలర్ చేసేంత వరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈనెల 25 నుండి 31 వరకు తమ విదులు నిర్వహిస్తు శాంతి యుతంగా సమ్మె చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేనిచో సెప్టెంబర్ 1 నుండి విధులు బహిష్కరిస్తూ రాష్ట్ర జేఏసి తలపెట్టిన సమ్మెలో భాగంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి అధికారుల గైర్హాజరు

**బెజ్జూర్ , ప్రభాతవార్త :** బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఎఈపపీ డోకె రోజారమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి మండలంలోని పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో ఎంపీపీ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు కావడం వల్ల అధికారులకు సమస్యలు ఎలా తెలుస్తాయని గైర్హాజరైనవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో మండలంలోని అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాల ప్రజల గృహలక్ష్మి దరఖాస్తులను ఎందుకు ఆన్‌లైన్ చేయడం లేదని సర్పంచ్ అన్సర్ హుస్సేన్ అధికారులను ప్రశ్నించారు. దీంతో ప్రభుత్వం నుడి ఎలాంటి ఆదేవ్శాలు లేనందునే ఆన్‌లైన్ చేయడం లేదని డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మేశ్వర్ తెలిపారు. సభ అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులు నికాడి అమృతకు రూ. 25 వేలు చెక్కును, వికలాంగులకు నూతన పెన్షన్ 4016 రూపాయలను లబ్దిదారులకు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంద్రం పుష్పలత, ఎంపిడిఓ మాధవి, ఎంపిఓ రమేష్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటిసిలు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

### -బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



*నస్పూర్, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య తెలిపారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5గని పై జరిగిన గేట్ మీటింగ్‌లో మాట్లాడుతూ, సింగరేణి సంస్థ నుండి ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలు పన్నుల రూపేనా రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని, పన్నుల నుండి సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రాత్మకమైన సమ్మె చేసిన సింగరేణి కార్మికులు సైన్యంతో సమానమని సైనిక పాత్రతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని స్వయనా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ, శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సాక్షిగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. బొగ్గు గని కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వేతనం, అలవెన్సుల ఇప్పందం, చెల్లింపుల్లో కొత్తకాపు లక్ష్మారెడ్డి కృషిని కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్(సిఎంపిఎఫ్) దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులకు భవిష్యనిధి కార్మికుడు తన ఖాతా వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు అవినీతికి తావు లేకుండా మెరుగైన సేవలు అందించుటకు త్వరలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావాలసిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్లు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ పరంగా వచ్చిన వాస్తవ లాభాల్లో 35శాతం వాటాను జాప్యం లేకుండా వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్ రెడ్డి, నాతాడి శ్రీధర్ రెడ్డి, కాశెట్టి నాగేశ్వర రావు, మాదాసి రవీందర్, సాయవేణి సతీష్, ఎర్రవెల్లి రమేష్, మంద కమలాకర్, పాగిడి శ్రీకాంత్, కాసవేన సంపత్, మంచాల రమేష్, దొంతుల రాజేంద్రప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్టే

### -మహారాష్ట్ర ఎమ్మెల్యే అభిమన్యు పవార్


*మంచిర్యాల, ప్రభాతవార్త*

మంచిర్యాల అసెంబ్లీకి ఎమ్మెల్యే ప్రావాస్ యోజన కార్యక్రమంలో భాగంగా వచ్చిన మహారాష్ట్ర ఔసా ఎమ్మెల్యే అభిమన్యు దత్తాత్రేయ పవార్, బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాత్ వెరబెల్లి పత్రిక విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా అభిమన్యు పవార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మంచిర్యాల అసెంబ్లీలోని అన్ని మండల్లాలో వివిధ గ్రామానికి మున్సిపల్ వార్డులు, వరద ప్రభావిత ప్రాంతాలు ముఖ్యమైన వ్యక్తులను కలవడం జరిగిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత 9సంవత్సరాల నుండి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అభివృద్ధిని మరిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్టే అని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 15 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలో చేరారని కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మంచిర్యాల అసెంబ్లీలో మౌలిక సదుపాయాల కల్పన రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే రాష్ట్రం లో వచ్చే ఎన్నికల్లో బిజేపి పార్టీకి అవ కాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతూన్నాయి అని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి పార్టీ మరోకసారి అధికారంలోకి వస్తుందని అన్నారు. కాబట్టి రాష్ట్రంలో కూడా బిజేపి అధికారంలోకి వస్తేనే డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రజనిష్ జైన్, కృష్ణ మూర్తి, గుండా ప్రభాకర్, తుల ఆంజనేయులు, మోటపలుకుల తిరుపతి, పానుగంటి మధు, పట్టి వెంకటకృష్ణ, జోగుల శ్రీదేవి, పత్తి శ్రీనివాస్, రంగ శ్రీశైలం, గోపతి రాజయ్య, హరిగోపాల్, పూదరి రమేష్, సత్రం రమేష్, అమీరిషెట్టి రాజు, రామ్‌చందర్, పచ్చ స్వప్న రాణి, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు ఆహ్లాదం కొరకు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*



పిల్లలకు ఆహ్లాదం కొరకు జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీ ప్రాంతంలో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీలోని 29వ వార్డు హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకరన రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాదన, మున్సిపలన చైర్మన్ పెంట రాజయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంఓఏమమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమలలో భాగంగా మంచిర్యాల పురపాలక సంఘ పరిఇలో 50లక్షల రూపాయల వ్యయంతో చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కన్మంత రెడ్డి చైతన్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

*నస్పూర్, ప్రభాతవార్త*



మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని గోదావరి నది తీరంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌తో కలిసి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేప పిల్లలు, రొయ్య పిల్లలను విడుదల చేసి వాటి పెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. నస్పూర్ గోదావరిలో 22లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని, జిల్లాలోని చెరువులు, కుంటలతో పాటు వివిధ నీలి వనరులలో దాదాపు 2కోట్ల చేప పిల్లలను విడుదల చేసి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి

### -ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న
### - బావర్చి అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

*ఆదిలాబాద్,ప్రభాతవార్త:*



ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, సమస్యలను పరిష్కరించే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ బావర్చి అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు అతిథులను శాలువా, పూలమాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, నాయకులు సాజిదోద్దీన్, యూనుస్ అక్బాని, దుర్గం శేఖర్, విజ్జగిరి నారాయణ, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు అహ్మద్ ఖాన్, మహమ్మదన మోసిన్, ఉపాధ్యక్షులు భజరంగ్ శర్మ పాల్గొన్నారు.

# నేరడిగొండలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం

### -మొక్కలు నాటిన జడ్పీటీసీ అనిల్ జాదవ్

*నేరడిగొండ,ప్రభాతవార్త:*

తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఒక్క రోజు ఒక్క కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నేరడిగొండ మండల కేంద్రంలో శనివారం పల్లె ప్రకృతి వనంలో అధికారులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, జడ్పీటీసీ అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మండల కన్వీనర్ శివారెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు డాక్టర్ జహీర్, పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, ఎఫ్ఆర్ఓ గణేష్, ఎఫ్‌బీఓ భీమ్ నాయక్,పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 29న మెగా ఉద్యోగ మెళా

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించుటకు ఈనెల 29 మెగా ఉద్యోగమేళను నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ పీఓచాహత్ బాజ్‌పాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఉట్నూర్‌లోని స్థానిక కొమురం భీం ప్రాంగణంలోని యువజన శిక్షణ కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని తొమ్మిది కంపెనీ యాజమాన్యాలు పాల్గొంటారని, దాదాపు 600లకు పైగా ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# డిగ్రీలో చేరడానికి చివరి అవకాశం

*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :*

ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులకు ప్రభుత్వం మరోసారి స్పెషల్ డ్రైవ్ పేరిట చివరి అవకాశం కల్పించినట్లు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మినర్సింహం తెలిపారు. ఈ నెల 28 నుండి సెప్టెంబర్ 4 వరకు విద్యార్థులు దోస్త్‌లో నమోదు చేసుకొని డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. కాబట్టి ఇంటర్ ఉత్తీర్ణులై ఇప్పటి వరకు డిగ్రీలో చేరని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తులు

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*

సిర్పూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికి పలువురు నాయకులు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సిర్పూర్ నియోజవకర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్ తరపున ఆయన కుమారుడు రావి శ్రీ సాయిఓంకార్ దరఖాస్తు చేశారు. అదే విధంగా కాంగ్రెస్ నేత కోరళ్ల కృష్ణారెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు యూనుస్ హుస్సేన్ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.